# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
# కేంద్ర కమిటీ

## పత్రికా ప్రకటన

తేది: 30 జనవరి, 2021

## మోదీ ప్రభుత్వ మూడు ప్రజా వ్యతిరేక వ్యయసాయ చట్టాలను

## పూర్తిగా రద్దు చేసేంత వరకూ పోరాటాన్ని కొనసాగించండి!

మోదీ ప్రభుత్వం తెచ్చిన మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దిల్లీలోనూ, దేశవ్యాప్తంగానూ ఐక్యంగా, దృఢ సంకల్పంతో నిరంతరాయంగా పోరాడుతున్న రైతులకు భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) మరొకసారి విప్లవాభినందనలతో లాల్‌సలాం చెబుతున్నది. జనవరి 26న రైతులు చేసిన ట్రాక్టర్ పెరేడ్‌ను మేం ఉత్సాహంగా స్వాగతిస్తున్నాం.

దిల్లీలోనూ, దేశవ్యాప్తంగానూ జరుగుతున్న రైతు ఆందోళనలు బ్రిటిష్ వాళ్లు చేసిన రౌలట్ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలను గుర్తుకు తెస్తున్నాయి. ఆనాడు వున్నది బ్రిటిష్ వాళ్లు. నేడున్నది మోదీ. ఆనాడు భగత్ సింగ్ వుంటే నేడు పోరాడుతున్న రైతుల రూపంలో లక్షలాది ఆయన వారసులున్నారు. ప్రభుత్వం చట్టాల్ని రద్దు చేయడం కాకుండా నాన్చుతూ పోరాటాలను నీరుకార్చే విధానాలను అవలంభిస్తున్నది. 11 దఫాలుగా జరిగిన చర్చల సందర్భంగా ప్రతీసారీ రైతు నాయకులు చట్టాలను రద్దు చేయాలనే ప్రధానమైన డిమాండ్‌నే స్పష్టంగా చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం మొండి వైఖరిని అవలంభిస్తున్నది. ఎందుకంటే ఈ ప్రభుత్వం సామ్రాజ్యవాదుల, భారత దళారీ కంపెనీలకు సేవ చేసేది కనుక.

జనవరి 26న లక్షలాది రైతులు ట్రాక్టర్లతో దిల్లీకి దూసుకుపోయి ఈ గణతంత్రం ఎంత పక్షపాతమైనదో, రైతు వ్యతిరేకమైనదో ప్రపంచానికి చాటారు. ర్యాలీకి అనుమతి ఇచ్చిన తర్వాత కూడా ప్రభుత్వం పోలీసుల ద్వారా రైతులను ఆపడానికి అన్ని ప్రయత్నాలూ చేసింది. రైతులు వచ్చే మార్గంలో కావాలని బ్యారికేడ్లు నిర్మించింది. భాష్ప వాయువు వదిలింది. లాఠీచార్జి చేసింది. ఈ సందర్భంగా నవరీత్ సింగ్ అనే యువకుడు మరణించాడు. చట్టాలూ, సువ్యవస్థ ప్రభుత్వ బాధ్యత అవుతుంది. రైతుల శాంతియుత ఆందోళనను హింసాత్మకం చేయడం కోసం ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసింది. ఈ ఆందోళనల్లో చొరబడి చీలికలు, అల్లర్లు సృష్టించడానికి మోదీ ప్రభుత్వం మొదటి నుండి ప్రయత్నం చేస్తున్నది. జనవరి 26న జరిగిన హింసాత్మక ఘటనల వెనుక ఖచ్చితంగా ప్రభుత్వ హస్తం వున్నది. బీజేపీ ఏజెంట్లు దీప్ సిద్ధూ, లఖ్బా సిధ్‌నాలను ఆందోళనను రెచ్చగొట్టడానికి జొప్పించారు. ప్రత్యేక రక్షణ వున్నప్పటికీ ఈ ఏజెంట్లను ఎర్రకోట వైపుకు పోనిచ్చారు. ఎర్రకోటపై జెండా ఎగరేయడం, ట్రాక్టర్ ర్యాలీని హింసాత్మకం చేయడం, రైతు నాయకులపై నేరాన్ని మోపడం బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు మోదీ ప్రభుత్వపు కుట్రపూరిత పథకం. ఈ నీచమైన, నిరంకుశమైన ప్రభుత్వ చర్యను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. నిగ్రహం పాటించాలనీ, రైతులకు మద్దతుగా నిలబడాలనీ పోలీసు, సైన్యానికి చెందిన జవానులకు మేం విజ్ఞప్తి చేస్తున్నాం. ఎందుకంటే వాళ్లు కూడా రైతు బిడ్డలే!

ఎర్రకోట వద్ద తనను తాను ప్రధాన సేవకుడని చెప్పుకునే మాటల మాయగాడు మోదీ కపటత్వాన్ని ఈ ర్యాలీ బహిర్గతం చేసింది. నరేంద్రమోదీ దేశ ప్రజల సేవకుడు కాదు. సామ్రాజ్యవాదుల కార్పొరేట్ సంస్థల సేవకుడు. ఈ నిజం మరొకసారి బహిర్గతం అయింది. చట్టాల రద్దును తప్ప మరి దేన్నీ అంగీకరించని దృఢసంకల్పాన్ని తమ ఐక్యత ద్వారా ప్రదర్శించిన రైతులు మోసపూరిత రాజీ చర్యలను ఈసడించారు. ఇప్పటికీ రైతుల ఐక్య వేదిక బయట కొన్ని శక్తులు వున్నాయి. వర్తమాన ఆవశ్యకతను అర్థం చేసుకొని ఈ చట్టాలను రద్దు చేసేవరకూ కలిసి పోరాడాలని ఈ శక్తులకు మేం విజ్ఞప్తి చేస్తున్నాం.

మోదీ ప్రభుత్వం ఆహార ధాన్య భాండాగారాన్ని అదానీ, అంబానీల చేతికిచ్చి పేద ప్రజల నోటికాడిని ముద్దని లాక్కుంటున్నది. ప్రైవేట్ మండీలను తెరిచి, భూములను కార్పొరేట్ల చేతుల్లో పెట్టి రైతుల మెడలకు కార్పొరేట్ ఉచ్చును బిగిస్తున్నారు. చిన్న వ్యాపారాలనూ, వ్యాపారుల ఉపాధిని కూడా ఈ చట్టాలు లాక్కుంటున్నాయి. ఈ చట్టాల మూలంగా రైతులే కాదు 80 శాతం సాధారణ ప్రజలు ప్రభావితం కానున్నారు.

కనుక రైతుల పోరాటంలో పాల్గొనమని ప్రజలందరికీ మేం విజ్ఞప్తి చేస్తున్నాం. రైతులకు మద్దతుగా తమ తమ రంగాల్లో పోరాడమనీ, ఈ చట్టాలను వెనక్కి తీసుకునేలా మోదీ ప్రభుత్వపు మెడలు వంచాలని ప్రజలను కోరుతున్నాం. రైతు పోరాట కమిటీ ద్వారా 2021, ఫిబ్రవరి 1న పార్లమెంట్‌ను ముట్టడించాలని తీసుకున్న కార్యక్రమంతో పాటు ఇతర పోరాటాలూ, కార్యక్రమాలకు మద్దతుగా దేశవ్యాప్తంగా ఆందోళనలూ, ప్రదర్శనలూ చేపట్టాలని మేం ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. దేశంలో కొనసాగుతున్న రైతుల ఆందోళనలకు మద్దతుగా, వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరంతరం పోరాటాలు చేపట్టవల్సిందిగా మా పార్టీ శ్రేణులకూ, పీఎల్‌జీఏకూ, అన్ని విప్లవ ప్రజాసంఘాలకూ, జనతన సర్కార్లకు పిలుపునిస్తున్నాం. అందులో భాగంగా మహాన్ భూంకాల్ దివస్ సందర్భంగా 2021, ఫిబ్రవరి 10న దేశవ్యాప్తంగా ప్రదర్శనలు చేయాలని పిలుపునిసునాం.

Abhay

**అభయ్, అధికార ప్రతినిధి,**

**కేంద్ర కమిటీ,**

**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)**